

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

January 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 7 | పేజీలు : 4


## బోధన, పరిశోధన సహకారం అందించాలి

### ఏయూ వీసీతో సమావేశమైన అమోండ్ వర్సిటీ ప్రతినిధులు

**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సోమాలిలాండ్‌కు చెందిన అమోండ్ యూనివర్సిటీ ప్రతినిధులు గురువారం సమావేశమయ్యారు. తమ విశ్వవిద్యాలయానికి బోధన, పరిశోధన సంబంధ అంశాలలో సహకారం అందించాలని వీసీని వర్సిటీ ప్రతినిధులు కోరారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు కార్యక్రమానికి సమన్వయం చేశారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అమోండ్ యూనివర్సిటీ అకడిక్ అఫైర్స్ విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ ముసి జిబ్రిల్, సయాద్ హసన్ హబానీ, డాక్టర్ హెూడన్ సులైనాన్ అహ్మద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూతో పరస్పర సహకారం అందించే అంశాలపై చర్చించారు. ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకునే అంశాలపై వీరు వీసీతో చర్చించారు. తమ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం చేసుకోవాలని అమోండ్ వర్సిటీ ప్రతినిధులు ఏయూను కోరారు. దీనిపై వర్సిటీ వీసీ సానుకూలంగా స్పందించారు.



## వర్సిటీ క్యాలెండర్ ఆవిష్కరించిన వీసీ



**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం క్యాలెండర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, టి.వినోద రావు, ఎస్.సుమిత్ర, ఆర్.శివ ప్రసాద్, ఎం.ప్రమీల దేవి, కె.వి రమణమూర్తి, జి.సత్యనారాయణ, అడకమిక్ డీన్ కె.వెంకట రావు, ముద్రణాలయం డీన్ ఆచార్య టి.వెంకట క్రిష్ణ, పరీక్షల విభాగం డీన్ జి.వి రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం, వికాసానికి రాజ్యాంగం దోహదపడింది

### గణతంత్ర వేడుకలో...
### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, జనవరి;** సమాజంలో సమానత్వం, వికాసం సాధించడానికి రాజ్యాంగం ఉపకరించిందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం ఏయూ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. రాజ్యాంగం సామాజిక మార్పుకు సాధనంగా నిలచిందన్నారు. విద్యావ్యాప్తికి, జ్ఞానాన్ని పంచడాన్ని ఏయూ నిరంతరం కృషిచేస్తోందన్నారు. పరిపాలనా వికేంద్రీకరణ, రాష్ట్ర సమ్మిళిత ప్రగతి దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారని, దీనినిలో ప్రతీ వ్యక్తి భాగస్వామి కావాలన్నారు. విశాఖ పరిపాలనా రాజధానిగా ఎంపిక చేయడ దీనికి నాందిగా నిలుస్తోందన్నారు. పర్యావరణ హితంగా నడుస్తూ, విద్రోహ శక్తులను తుదముట్టించడానికి చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉంటుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులుగా యువతను తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, రమణ మూర్తి,



జి.సత్యనారాయణ, ఎస్.సుమిత్ర, ఎం.ప్రమీల దేవి, టి.వినోద రావు, దూరవిద్య సంచాలకులు ఆచార్య పి.హరి ప్రకాష్, డీన్‌లు, అధికారులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఎన్‌సీసీ, త్రివిధ దళాలు, ఏయూ సెక్యూరిటీ, క్రీడా విభాగం విద్యార్థుల గౌరవ వందనాన్ని వీసీ స్వీకరించారు. ముందుగా జాతిపిత మహాత్మగాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసారు.



# ఉపాధి అందించే నైపుణ్యాలు యువత కలిగి ఉండాలి

**ఏయూన్యూస్, జనవరి;** ఉపాధి అవకాశాలను అందించే నైపుణ్యాలను యువత కలిగి ఉండాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏయూ న్యాయ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన ఐదు రోజుల సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న శాస్త్ర రంగాలలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. భాష నైపుణ్యాలు నేటి తరం ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనలో భావ నైపుణ్యాలు కీలకంగా మారుతున్నాయన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర అధ్యక్షత వహించారు. పేస్లస్‌మెంట్ అధికారి కె.సీతా మాణిక్యం మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ కార్యక్రమాలకు నిరంతరం చేపడతామన్నారు. సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు డాక్టర్ చల్లా క్రిష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమం నిర్వహించిన విధానాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో ఆచార్య డి.ఎస్ ప్రకాష రావు, ఆచార్య మధుసూధన రావు, ఆచార్య విజయలక్ష్మి, ఆచార్య నిర్మల, ఆచార్య రాజ్యలక్ష్మి, డాక్టర్ పల్లవి, డాక్టర్ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్‌ను కళాశాల తరపున సత్కరించారు. శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.



# ముగిసిన సాంకేతిక సదస్సు




**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఏ టు డే నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ శుక్రవారం ముగిసింది. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ముగింపు సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, విభాగాధిపతి ఆచార్య జి.వి శివ క్రిష్ణారావు, మహిళా ఇంజనీరింగ్ కళాశాల విభాగాధిపతి కె.చంద్రశేఖర్, కన్వీనర్ టి.ఆర్ జ్యోత్స్న తదితరులు ప్రసంగించారు.

# ప్రతీ వ్యక్తికి సత్యమే ఆభరణం కావాలి

**వర్సిటీ రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్**

**ఏయూన్యూస్, జనవరి;** సత్యమే ఆభరణంగా, అహింసయే ఆయుధంగా సమాజంలో ప్రతీ వ్యక్తి సాగితే శాంతి స్థాపన సాధ్యపడుతుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. గురువారం ఉదయం మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఏయూలోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రపంచ శాంతికి అవసరమైన సత్యం, అహింస సిద్ధాంతాలను మహాత్ముడు అందించారన్నారు. దేశ ప్రజలను ఏకతాటిపై నిలిపి, స్వాతంత్ర్య సముపార్జన దిశగా నడిపించిన విధానం మరువలేమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.సత్యనారాయణ, టి.వినోద రావు, ఎం.ప్రమీల దేవి, కె.వి రమణమూర్తి, ఎస్.సుమిత్ర, గాంధీ అధ్యయనకేంద్రం సంచాలకులు ఆచార్య టి.శోభశ్రీ, డాక్టర్ ఎస్.హరనాథ్, పి.విశ్వనాథం, ఏ.బి.ఎస్.వి రంగారావు, టి.షారోన్ రాజు, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ సత్కారం



**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ కార్యాలయంలో సేవలందిస్తూ పదవీ విరమణ చేసిన ఎన్.వి.ఎన్ శర్మను ఏయూ ఉద్యోగుల సంఘం నాయకులు సత్కరించారు. శుక్రవారం ఉదయం ఏయూ రంజని అతిథిగృహంలో జరిగిన కార్యక్రమంలో శర్మను ఉద్యోగుల సంఘం అద్యక్షులు డాక్టర్ జి.రవికుమార్ సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. విశ్వవిద్యాలయంలో నిస్వార్థంగా, పారదర్శకంగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల మాధ్యమం ఆహ్వానించదగిన అంశం




**ఏయూన్యూస్, జనవరి;** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం ఆహ్వానించదగిన అంశమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ నిర్వహిస్తున్న జాతీయ సదస్సు 'రీ సెర్చింగ్ ఇంగ్లీష్ స్టడీస్' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రావీణ్యం వలన విద్యార్థుల ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ప్రస్తుత సాంకేతిక ప్రపచంలో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆంగ్ల భాషలో విద్యాభ్యాసం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. గ్రామీణ, మధ్యతరగతి ప్రజలకు ఉపయుక్తంగా నిలచే విధంగా నిర్ణయం తీసుకుని అమలు జరుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అభినందనీయులన్నారు. పాఠశాల అధ్యాపకులలో నైపుణ్యాలను వృద్ధి చేయడానికి అనుసరించాల్సిన విధానాలు, అవలంభించాలని కార్యక్రమాలను ఆంగ్ల భాష నిపుణులు, అధ్యాపకులు సూచించాలన్నారు. ఆంగ్ల భాష బోధనను మరింత బలోపేతం చేసే విధంగా సదస్సు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు సులభంగా ఆంగ్ల భాషను అభ్యశించే విధానాలను సూచించాలని కోరారు. బిద్యార్థి కేంద్రంగా సాగుతున్న నేటి విద్యా వ్యవస్థలో అధ్యాపకుల భూమిక సంక్లిష్టంగా మారుతోందన్నారు. విభిన్న బాధ్యతలను ఏకకాలంలో నిర్వర్తించాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు. వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టెక్విప్ సమన్వయకర్త ఆచార్య భాస్కర రెడ్డి, విభాగాధిపతి ఆచార్య పాండురంగా రెడ్డి, ఆచార్య ఏ.ఆర్.ఎన్ హనుమాన్, ఆచార్య ఏ.ప్రసాద్, ఏ.కరుణాకర్, ఆచార్య వేద శనర్, ఆచార్య రమేష్, ఆచార్య శృతి దాస్, ఆచార్య తస్లిమ్ అహ్మద్, ఆచార్య విశ్వ ప్రసాద్, ఆచార్య పద్మజ, ఆచార్య కర్మాకర్, ఆచార్య ప్రసన్న శ్రీ, ఆచార్య సోమలత, ఆచార్య బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన రిజిస్ట్రార్

**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న ఎంఫిఎల్, ప్రి పిహెచ్‌డి పరీక్షల కేంద్రాలను వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. రిజిస్ట్రార్ వెంట ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, డీన్ జి.రవీంద్రబాబు, చీఫ్ సూపరిండెంట్ జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపిపీజీఇసెట్ కార్యాలయం ప్రారంభం

## మే 2 నుంచి పరీక్షలు



**ఏయూన్యూస్, జనవరి;** ఇంజనీరింగ్, ఫార్మశీ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష ఏపీపీజీఇసెట్ 2020 కార్యాలయాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షల భవనంలో కార్యాలయం ఏర్పాటు అయ్యింది. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి అప్పగించిన బాధ్యతను సమర్ధవం తంగా నిర్వహిస్తామన్నారు. ఉన్నత విద్యామండలి నిర్ణయించిన విధంగా మే 2 నుంచి 4వతేదీ వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 13 విభాగాలలో పరీక్షలను జరుపుతామన్నారు. ఏపీపీజీఇసెట్ కన్వీనర్‌గా నియమితులైన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావును అభినందించారు. పరీక్ష పటిష్టంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

కన్వీనర్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన వీసీ ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అందరినీ సమన్వయం చేస్తూ పరీక్షను పటిష్టంగా నిర్వహిస్తామన్నారు. త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. దరఖాస్తుల స్వీకరణ తేదీలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో పూర్వ కన్వీనర్ ఆచార్య పి.ఎస్ అవధాని, ఏపిఆర్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఏయూ ప్రవేశాల సంచాలకులు ఆచార్య నాయుడు, భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధనల్లో సాంఖ్యకశాస్త్రం కీలకం

**ఏయూన్యూస్, జనవరి;** పరిశోధనల్లో గణాంక శాస్త్రం ఎంతో కీలకంగా నిలుస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం మధ్యాహ్నం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న అప్లయిడ్ స్టాటస్టిక్స్‌లో స్వల్పకాలిక శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిశోధన సమస్యను ఎంపిక చేసుకోవడం నుంచి సిద్ధాంత గ్రతం సమర్పణ వరకు ప్రతీ అంశంలో గణాంకాలు ముడిపడి ఉంటాయన్నారు. ఖచ్చితమైన ఫలితాలను అందించడానికి గణాంశాస్త్రం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. నిశితమైన పరిశోధనలకు స్టాటస్టిక్స్ ఎంతో ఉపయుక్తమన్నారు.

కేంద్రం సంచాలకులు ఆచార్య పి.విశ్వనాధం మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అధ్యాపకులు, ఏయూకు చెందిన పరిశోధకులకు ఈ కోర్సును నిర్వహించడం జరిగిందన్నారు. ఖచ్చితమైన పరిశోధన ఫలితాలను అందిచడంలో గణాం శాస్త్రం ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు. పరిశోధకులు, ఆచార్యులు గణాంక శాస్త్ర పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.




# దేశ రక్షణే పరమావధి కావాలి




**ఏయూన్యూస్, జనవరి;** దేశ రక్షణే పరమావధిగా ప్రతీ వ్యక్తి పనిచేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ నిర్వహిస్తున్న మూడు నెలల సర్టిఫికేట్ కోర్సు సైబర్ సెక్యూరిటీ కోర్సు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతను లాభదాయకంగా మార్చుకోవడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా త్రివిధ దళాలకు అవసరమైన మేధో సహకారాన్ని ఎల్లవేళలా ఏయూ అందిస్తుందన్నారు. రక్షణ రంగాలతో వర్సిటీ అనుబంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. త్రివిధ దళాల ఉద్యోగులకు తమ నైపుణ్యాలను వృద్ధి చేసుకునే దిశగా అవసరమైన కార్యక్రమాలను కాలానుగుణంగా నిర్వహిస్తామన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య పల్లంశెట్టి మాట్లాడుతూ మూడు నెలల శిక్షణ తరగతులకు త్రివిధ దళాల నుంచి 57 మంది ఉద్యోగులు హాజరయ్యారన్నారు. పెను సవాళ్లను విసురుతూ దేశ రక్షణకు కీలకంగా మారిని సైబర్ సెక్యూరిటీలో వీరిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉపయుక్తమైన కార్యక్రమాలను తీర్చిదిద్ది ఉద్యోగులకు అందించడం జరుగుతుందన్నారు.

అనంతరం శిక్షణ పూర్తిచేసిన ఉద్యోగులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఆర్క్ ఎలక్ట్రానిక్స్ ఎండీ టి.వి.ఎల్.ఎన్ రామానంద్, వితం కళాశాల ఆచార్యులు బోస్‌బాబు తదితరులు ప్రసంగించారు.. కార్యక్రమంలో భాగంగా నేతీజీ సుభాష్ చంద్రబోస్ 123వ జయంతిని నిర్వహించారు. ఆయన సేవలను ప్రస్తుతించారు. దేశానికి సుభాష్‌చంద్రబోస్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

# ఏయూను సందర్శించిన అన్నమయ్య వంశస్థులు

అన్నమయ్య 12వ తరం వంశస్తులు శ్రీ తాళ్లపాక హరినారాయణాచార్యులు బుధవారం ఉదయం ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు వెలకట్టలేనివని, విలువైనవన్నారు. విభిన్న దేవతలపై అన్నమయ్య కీర్తనలు ఆలపించడం జరిగిందన్నారు. ప్రకృతిని, భగవంతుని, ఆలయాలను కీర్తిస్తూ అన్నమయ్య గీతాలు సాగాయన్నారు. అన్నమయ్య కీర్తనలలోని సాహిత్యం, భావన మనకు అనిర్వచనీయమైన అనుభూతిని కలిగిస్తుందన్నారు. షడ్రుచులు శ్రీ వెంకటేశ్వర స్వామిలో దర్శనమిస్తాయన్నారు. ప్రపంచంలోని ఆనందమంతా శ్రీ వెంకటేశ్వరుని మోములో దర్శనమిస్తుందన్నారు. ఓర్పు, సహనం, శాంతి, కరుణ, జాలి, కృప, దయ వంటి లక్షణాలను దైవం నుంచి మనం తెలుసుకోవాలన్నారు. శ్రీ వెంకటేశ్వరుని సుప్రభాత సేవ, కళ్యాణోత్సవం, ఏకాంత సేవలో పాల్గొనే అవకాశం తమ కుటుంబానికి లభించిన అరుదైన అవకాశంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. తీర్థ ప్రసాదాలను వీసీ ప్రసాదరెడ్డికి అందించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో కూడిన క్యాలెండర్‌ను బహూకరించారు. వర్సిటీ తరపున శ్రీ తాళ్లపాక హరినారాయణాచార్యులను వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సత్కరించారు.



# జియాలజీ విభాగాధిపతిగా సత్యనారాయన రెడ్డి

**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం జియాలజీ విభాగాధిపతిగా ఆచార్య కె.సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో సత్యనారాయణ రెడ్డికి ఉత్తర్వులు అందజేసి అభినందించారు. విభాగ అభివృద్ధికి, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించి, ఉపాధిని కల్పించే దిశగా తీర్చిదిద్దాలని సూచించారు. విభాగం నుంచి పరిశోధన ప్రాజెక్టులు నిర్వహించాలని ఈ దిశగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆచార్య సత్యనారాయణ రెడ్డిని విభాగ ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు అభినందించారు.



# గోల్డ్ మెడల్‌కు నిధులు బహూకరణ



**ఏయూన్యూస్, జనవరి;** ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో ప్రధములుగా నిలచే విద్యార్థికి ప్రతీ సంవత్సరం బంగారు పతకాన్ని ఆచార్య కంద గోవింద రాజా రావు పేరుమీదుగా అందించాలని వారి కుటుంబ సభ్యులు కంద సుభద్ర కోరారు. దీనికి సంబంధించి రూ 3లక్షల డి.డిని వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి కార్యాలయంలో అందజేశారు. విభాగంలో అత్యధిక మార్కులతో ప్రధములుగా నిలచిన విద్యార్థికి కె.జి.ఆర్ గోల్డ్ మెడల్‌ను అందించాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఓ.అనీల్ కుమార్ పాల్గొన్నారు.

# చదువుకి పేదరికం అడ్డుకాదు



**ఏయూన్యూస్, జనవరి;** చదువుకి పేదరికం అడ్డుకాదని, సమున్నత లక్ష్యాలతోనే ఉన్నత ఆశయాలను చేరుకోవచ్చని ఆంధ్రాయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు. నగరంలోని శ్రీ సంజీవిని జూనియర్ కళాశాల విద్యార్థి కె.రాజా జెఇఇ మెయిన్స్‌లో 99.50 పర్సంట్ సాధించారు. ఈ సందర్భంగా ఎయు విసి ప్రసాదరెడ్డి మంగళవారం తన ఛాంబర్‌లో కె.రాజానుప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు నేడు జాతీయ స్థాయిలో అనేక విజయాలు నమోదు చేస్తున్నారని గుర్తుచేశారు. చదువుకు ధనంతో సంబంధంలేదని, విద్యార్థులు అంకిత భావంతో చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలనుంచి ఇటీవల కాలంలో జాతీయ పోటీ పరీక్షల్లో అద్భుత విజయాలు సాధిస్తుండడం గర్వించదగ్గ పరిణామం అన్నారు. విషయ నిపుణత, దూరదృష్టి, సమయస్ఫూర్తి, సమయపాలనలను పాటిస్తే అనుకున్న లక్ష్యాలను మరింత సులువుగా చేరుకోవచ్చున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ద్వారా విద్యావ్యాప్తికి మరింత ప్రాధాన్య ఇస్తున్నట్టు గుర్తుచేశారు. పేదరికం వలన విద్యను మధ్యలోనే నిలుపుదల చేయకుండా తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నట్టుచెప్పారు. క్రమశిక్షణతో చదువుకుంటేనే జీవితంలో స్థిరపడవచ్చని చెప్పారు. శ్రీ సంజీవిని జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ఎనిమిది మంది విద్యార్థులు జెఇఇ మెయిన్స్‌లో 95 శాతం స్కోరు సాధించినట్టు తెలిపారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ రంగాల్లో పేరుగాంచిన మేధావులతో ప్రత్యేక శిక్షణతరగతులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డీన్ హనుమారెడ్డి, డాక్టర్ హెచ్.లక్ష్మణరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా రాజధానిగా విశాఖ ఎంపిక దార్శనిక నిర్ణయం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి



**ఏయూన్యూస్, జనవరి;** రాష్ట్రానికి పరిపాలనా రాజధానిగా విశాఖను ఎంపిక చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి తీసుకున్న దార్శనిక నిర్ణయమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఏయూలోని వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహం వద్ద వర్సిటీ ఉద్యోగులు, పరిశోధకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై.ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశాఖ రెడీమేడ్ క్యాపిటల్‌గా నిలుస్తుందన్నారు. విశాఖలో ఉన్న వనరులు రాష్ట్రంలో మరెక్కడా లేవన్నారు. శతాబ్దాలుగా విశాఖ నగరాన్ని వివిధ కారణాలతో విస్మరించడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం ఫలితంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ, విజయవాడ పరిసర ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు చేస్తూ అధికార వికేంద్రీకరణకు నాంది పలికారన్నారు. 13 జిల్లాలలో అభివృద్ధి ఏకరీతిగా జరగడానికి, పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణ ఉపకరిస్తుందన్నారు. ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాన్ని మేధావులు, విద్యార్థులు స్వాగతిస్తున్నారన్నారు. నేడు రాష్ట్రంలో సంక్షేమం పెద్దెత్తున జరుగుతోందన్నారు. దీనికి అవసరమైన నిధులు పరిశ్రమల నుంచి లభిస్తాయన్నారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖలో పరిపాలనా రాజధాని ఏర్పాటు వలన పరిశ్రమలు సులభంగా స్థాపించడం జరుగుతుందన్నారు.

భవిష్యత్ తరాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార వికేంద్రీకరణకు ప్రవేశ పెట్టిన బిల్లు నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు, విద్యార్థి నాయకులు బి.కాంతారావు, ఉద్యోగులు, పరిశోధకులు, వర్సిటీ ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వర్సిటీ మెయిన్‌గేట్ వద్ద బెలూన్లు ఎగురవేసి వేడుకలు జరిపారు.




# నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి

## ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్




**ఏయూన్యూస్, జనవరి;** యువత నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని ఐఐపిఇ సంచాలకులు ఆచార్య వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ కెమికల్ ఇంజనీరింగ్ (రిపిల్స్ 2క20)ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణహిత సాంకేతికతలను అభివృద్ధి చేయడం ఎంతో అవసరమన్నారు. మానవ అవసరాలకు అనుగుణంగా సాంకేతికతలు కొత్తపుంతలు తొక్కుతున్నాయన్నారు. వీటిని ఆకళింపు చేసుకుంటూ ముందుకు సాగడం ఎంతో అవసరమన్నారు. దేశంలోనే రెండవ ప్రాచీన విభాగంగా ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ నిలుస్తుందన్నారు. కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు వైవిధ్యతను కలిగి ఉంటారన్నారు. బయోటెక్నాలజీ, ప్రోసెసింగ్, మెకానికల్, కెమికల్ రంగాలలో ఈ విద్యార్థులు రాణించడం జరుగుతోందన్నారు. విభాగాధిపతి ఆచార్య పులిపాటి కింగ్ మాట్లాడుతూ పర్యావరణహిత సాంకేతికతలను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. సదస్సు విభిన్న శాస్త్ర అంశాలను నేటి తరం పరిశోధకులకు, యువతకు పరిచయం చేస్తుందన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు మాట్లాడుతూ సదస్సులో 109 పరిశోధన పత్రాలు, నానో టెక్నాలజీ, బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్ వంటి బహుళ విభాగాల నుంచి పరిశోధన పత్రాలు లభించాయన్నారు. 1995 నుంచి రిపిల్స్ సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎం.దీప తదితరులు ప్రసంగించారు. విశ్రాంత ఆచార్యులు సాంబిరెడ్డి, సుబ్బారావు, విభాగ ఆచార్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy,
Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422